నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

ప్రమాదవశాత్తు మూడు గేదెలు మృతి

- నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-మహమ్మదాబాద్

మండల పరిధిలోని చిన్నాయపల్లి గ్రామ నిరుపేద కుటుం బానికి చెందిన పసుపుల మల్లయ్య తన వ్యవసాయ పొలంలో శుక్రవారం గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో గడ్డివాము పక్కన ఉన్న పశువుల పాకలోని మూడు గేదెలు మృతి చెందాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కేసీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఘన స్వాగతం

నవతెలంగాణ- బాలానగర్

పాలమూరులో కేసీఆర్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాదు నుండి ప్రత్యేక బస్సులో జాతీయ రహదారిపై మహబూబ్‌నగర్ చేరుకున్నారు. బాలానగర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు ఘన స్వాగతం పలు కుతూ జడ్చర్ల బ్లూఫాక్స్ హోటల్ వద్ద మాజీ సీఎం కేసీఆర్‌తో యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి.చించోడ్ అభిమన్యురెడ్డిని మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి పరిచయం చేశారు.



ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలి

- మున్సిపల్ కమిషనర్ రాజయ్య అధికారులకు ఆదేశం
- కళాబృందం గీతాలతో విస్తృత అవగాహన



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పార్లమెంటు ఎన్నికలలో ఓటింగ్ శాతం అధికారులందరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా సిబ్బంది కి జిల్లా స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటింగ్ శాతం పెంచడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా మెప్మా సిబ్బంది తప్పక తమ తమ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజయ్య గారు మాట్లాడుతూ ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరూ ఓటింగ్ లో పాల్గొనాలని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్ల కొరకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పలు నినాదాలిచ్చారు. 1. ఎన్నికల పర్వం...దేశానికి గర్వం 2. ఓటు హక్కు...ప్రజల హక్కు 3. నిర్భయంగా ఓటేద్దాం...ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం. 4. ఓటేసే బాధ్యత....మనందరి బాధ్యత 5. ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.కళాజాత బృందంచే పలు ఆకర్షణీయమైన పాటలు, గీతాలాపనతో ఆకట్టుకున్నారు. ఓటర్లందరూ ఓటింగ్ లో పాల్గొనేలా తమ బంధువులు, సమీప ఓటర్లను చైతన్యం చేయాలని పాటలతో, గీతాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్, మెప్మా జడ్చర్ల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సునీత, లక్ష్మీ, మాసూం బాబా, సాధిక్ 200 మందికి పైగా మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అట్టహాసంగా మొబైల్స్ షోరూం ప్రారంభం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు పట్టణంలో ప్రముఖమైన మొబైల్స్ షోరూం అందుబాటులోకి వచ్చింది.రాయచూర్ రోడ్ , యాక్సిస్ బ్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన టచ్ మొబైల్స్ షోరూంను శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా టచ్ మొబైల్స్ షోరూం నిర్వాహకులు రాము మాట్లాడుతూ టచ్ మొబైల్స్ షోరూంలో వినియోగదారుల కోసం సరికొత్త ఆఫర్లు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన బ్రాండెడ్ స్మార్ట్ ఫోన్లు పై 50శాతం వరకు డిస్కౌంట్ తో మా షోరూమ్ లో దొరుకుతాయని తెలిపారు.ప్రతి మొబైల్ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతులు అందజేస్తామని తెలిపారు.మొబైల్ కొనుగోలుపై వడ్డీ లేకుండా వాయిదాల పద్ధతి లో కూడా ఉందని అన్నారు.వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందిస్తామని, పాలమూరు పట్టణవాసులు,జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి ప్రభంజనం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు విడుదల జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఈ ఫలితాలలో అన్విత 99.13 పర్సంటైల్, కీర్తన 95.92 పర్సంటైల్ సాధించారు వీరితోపాటు సాయి భరత్, , స్వప్న, సునీల్ కుమార్, రిషిక, శివకుమార్ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్ కు ఎంపికైనారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్ తో పాటు జేఈఈ జాతీయస్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇదేవిధంగా కష్టపడుతూ జేఈఈ అడ్వాన్స్ లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, నాగేందర్, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, యాకూబ్, గోవిందరాజులు, లక్ష్మణ్ రాజు, మహేష్ గౌడ్, రామ్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

- కాంగ్రెస్ లో చేరిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం జడ్చర్ల శాసనసభ్యులు మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ దేవేందర్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రజలను కోరారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని బాలానగర్ మండలంలోని హేమాజీపూర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మద్దతుగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పర్యటించి ప్రచారం నిర్వహించారు.



జనం ఫుల్ ..కేసీఆర్ స్పీచ్ నిల్

- చోటా బాయ్ ... బడా బాయ్ ఒకటే
- హోదా కోసం 100 ఉత్తరాలు రాశా...
- డీకే కు ఓట్లు అడిగే నైతికత లేదు
- ప్రాంతీయ పార్టీని అంచడమే జాతీయ పార్టీల లక్ష్యం







నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

18వ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం జిల్లా కేంద్రంలో రోడ్ షో అనంతరం గడియారం చౌరస్తా దగ్గర శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్లో జనం ఫుల్లుగా వచ్చిన కేసీఆర్ స్పీచ్ లో సారం లేకపోవడంతో నిరాశతో కార్యకర్తలు ఇంటి బాట పట్టారు. కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా పోయిన తర్వాత మొదటిసారి జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. మెట్టుగడ్డ నుంచి గడియారం చౌరస్తా వరకు రోడ్ షో సాగింది. కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని 10 సంవత్సరాల బిజెపి నరేంద్ర మోడీ పాలనపై విరుచుకుపడ్డారు.ఈ నియోజకవర్గ నుండి పోటీ చేస్తున్న డీకే అరుణకు సూటిగా అయన కొన్ని ప్రశ్నలు సంధించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వమని 100 ఉత్తరాలు రాశానని, ప్రతి జిల్లాకు నవోదయ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసిన నరేంద్ర మోడీ స్పందించలేదని వారు ఆరోపించారు. జన్ధన్ కథలు 15 లక్షలు వేస్తామన్న మాట నెరవేరలేదని వారు అన్నారు.పది ఏళ్ల బిజెపి పాలనలు దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయలేదన్నారు. నల్ల చట్టాలను తెచ్చి 750 మంది రైతులను చంపేసిన ఈ బిజెపికి ప్రజలు ఓట్లు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. మోటార్లకు మీటర్లు పెట్టమని బిజెపి ఒత్తిడి తెచ్చిన నేను తలవంచ లేదని రైతుల పక్షాన నిలబడ్డానని వారు తెలిపారు. మా ప్రాంతీయ పార్టీ సెక్యులర్ పార్టీ అని పదేళ్ల పాలనలో మైనార్టీల సంక్షేమం కోసం శాంతి ముబారక్ మైనార్టీ గురుకులాలు పెట్టి వాళ్ళ అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు.పదేళ్లలో ఈ జిల్లాకు ఏమీ చేయని మోడీ ప్రభుత్వం తరపున డీకే అరుణ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందని వారు ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచిపోతున్న ప్రజలకు ఏ ఒక్క పథకం అందకుండా నష్టం చేస్తుందని వారు ఆరోపించారు రైతుబంధు రాలే రైతు బీమా ఉంటదో తెలియదు కళ్యాణ లక్ష్మి నిధులు ఆగిపోయినాయి పింఛన్లు సకాలంలో ఇవ్వడం లేదు ఇలా కేంద్రంలో బడా అబ్బాయి రాష్ట్రంలో చోటాబాయి కలిసి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు.నా కళ్ళ ముందు ప్రజలకు నష్టం చేస్తే కెసిఆర్ యుద్ధమే చేస్తారు తప్ప ప్రాణం పోయినా వెనకడుగు వేయాలని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో ఉన్న మైనారిటీలు కాంగ్రెస్కు ఓట్లు వేస్తే అది బిజెపికి లాభం చేకూరుతుందని సెక్యులర్ పార్టీ అయినా టిఆర్ఎస్ పార్టీకి మైనార్టీలంతా అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. పది నిమిషాలలో కెసిఆర్ స్పీచ్ ముగించడంతో ఎంతో ఆశగా వచ్చిన కార్యకర్తలు నిరాశతో ఇంటికి తిరిగిపోవడం కనిపించింది. అటు కేంద్రంపై కానీ ఇటు రాష్ట్రంపై కానీ బలమైన ఆరోపణలు చేయకపోవడం ప్రజలలో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మీటింగులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డి రాజేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





బీజేపీ 400 సీట్ల ఎజెండా దేశానికి ప్రమాదం

- బిజెపికి ఓట్లు లేవు ,బీఆర్.ఎస్ కు స్థానం లేదు
- రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

18వ లోక్ సభ ఎన్నికలలో బిజెపి పార్టీ 400 సీట్లు సాధించడమే ఎజెండాగా పెట్టుకోవడం భారతదేశానికి రాజ్యాంగానికి ప్రమాదకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓ బెద్దుల కొత్వాల్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఎన్నికలు ఒక సాధారణమని ప్రతి ఐదేళ్లకు ఒకసారి వస్తుంటాయి పోతుంటే పార్టీ అభ్యర్థులు గెలుస్తారు ఓడిపోతారు అని వారు అన్నారు. ఈ ఎన్నికలు బిజెపి పార్టీ మత విద్వేషాలను రెచ్చగొట్టి భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా జరుగుతున్నాయన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ రాజకీయ పాలనలో ఏనాడు భారత ప్రజాస్వామ్యాన్ని ప్రమాదం లేకుండా భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేసిందన్నారు. బిజెపి పార్టీ నాయకులు జిల్లాలో ఒక మతానికి, ఒక వర్గానికి వార్నింగ్ ఇస్తూ ప్రచారం చేయడం సిగ్గుచేటని వారు అన్నారు. ఇక్కడ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నాయకురాలు. నాయకుడు కాంగ్రెస్ పార్టీ భిక్షావలి రాజకీయాలకు వచ్చిన విషయం వారు గుర్తు చేశారు. మహబూబ్ నగర్ జిల్లాకు ఆణిముత్యం లభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆ నాయకులకు తగునా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న చల్లా వంశీ చందర్ రెడ్డి ఒకే పార్టీలో విద్యార్థి సంఘంలో నుండి పుట్టి అంచలంచెలుగా దేశంలో పార్టీ అత్యంత కీలకమైన పదవుల్లో ఉన్నారని మంచి స్వామిని భారీ మెజార్టీతో గెలుస్తారని వారు బీమా వ్యక్తం చేశారు. ఈ పార్లమెంటు నియోజక వర్గంలో బిజెపి పార్టీకి ఓట్లు లేవని ఉద్యమ పార్టీ పని అయిపోయిందని ఇక్కడ ఆ పార్టీకి స్థానం లేదని వారు అన్నారు. జిల్లాకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి 10 సంవత్సరాల పాలనలో ఏమి వరిగబెట్టిందో ముందు ప్రజలకు చెప్పాలని వారు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ఉద్యోగాల అభ్యర్థి ఆరోగ్యారెంటీల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. చిల్లర రాజకీయాలకు వార్నింగులకు దౌర్జన్యాలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని వాటిని ఎదుర్కొని ప్రజల మనసును గెలుస్తామని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజాపూర్‌లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎన్నికల ప్రచారం

నవ తెలంగాణ - రాజాపూర్



పార్ల మెంటు ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా 27న రాజాపూర్ మండలంలో జడ్చర్ల శాసనసభ సభ్యులు గౌరవ జనంపల్లి అనిరుద్ రెడ్డి రానున్నరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ కోరారు.ప్రచారంలో భాగంగా పర్యటన వివరాలు అగ్రహారం పొట్లపల్లి ఉదయం 7:30 , కల్లేపల్లి ఉదయం 8:30,3. యారోన్ పల్లి ఉదయం 9:30,బీబీనగర్ తండా, నాన్ చెరువు తండా, పేమిలి తండా సేవ్య తండా) 4. ఈద్గాన్పల్లి ఉదయం10:30. మల్లెపల్లి ఉద యం 11:30పైన తెలిపిన గ్రామ పంచాయతీలలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న గౌరవ జడ్చర్ల శాసన సభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి హజరౌ తున్నట్టు తెలిపారు.కావున రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మరియు తాజా ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్ లా నాయకులు నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, జననేత జనంపల్లి నిరుద్ రెడ్డి గారి అభిమానులు అధిక సంఖ్యలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయవలసి ందిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ కోరారు.

కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి: నాగం

నవతెలంగాణ కందనూలు

. నిస్వార్థపరుడు నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను పార్లమెంటు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన నివాస గృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో గళం విప్పే శక్తి ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థికే ఉందని గారడీలను ప్రజలను మోసం చేసే పార్టీలను ఓడించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐపీఎస్ బాధ్యతలు నెరవేరుస్తూ ఎందుకు ఆదర్శంగా నిలిచి తన బాధ్యతలను రాజీనామా చేసి ప్రజాసేవకు రాజకీయాలలోకి వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిస్తే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్లు 5 మోటార్లను బిగించే విధంగా రాష్ట్ర పాలకులపై ఒత్తిడి తీసుకు వస్తారని వివరించారు మంత్రి జూపల్లి కక్కుర్తి వల్లే కేఎల్ఐ లో ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు. చెరువులు కాలువలు ఎండిపోతున్న ఎమ్మెల్యేలు మంత్రులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన పై అవగాహన లేదని ఆరోపించారు.ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి బాలా గౌడ్ పాండు లక్ష్మయ్య వెంకటస్వామి రాజు, అహ్మద్ పాషా, సంతోష్, బీముడు, సత్యం సుల్తాన్ ,అర్జునయ్య ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

పలు వేడుకలకు జెడ్పీటిసి హాజరు



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి, తిర్మలాయపల్లె గ్రామాలలో శుక్రవారం నాడు జరిగిన పలు వివాహ వేడుకలకు జెడ్పీటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు.అదేవిదంగా దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి కొత్తకోట మండలంలో జరిగిన వివాహ,నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచులు రామ్ నారాయణ,శివశంకర్,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,సీనియర్ నాయకులు కోట్ల తిరుపతి, ప్రవీణ్ రెడ్డి,మదనాపురం బిఆర్ఎస్ అధ్యక్షులు మనోజ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

అత్యాధునిక రైస్ మిల్ ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపల్ శివారులోని నూతన శ్రీలక్ష్మి అగ్రోటెక్ అత్యాధునిక రైస్ మిల్లును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు. ఇట్టి నూతనమిల్ రైస్ మిల్ చాలా ప్రాముఖ్యత సంతరించుకున్నది, రైస్ మిల్లులో పచ్చిగా ఉన్న వదక్కను కూడా బియ్యం చేయడం దీని ప్రత్యేకత. అదేవిధంగా అన్ని మిషన్లు ఆటోమేటిగా సాఫ్ట్ వేర్ సిస్టంతో నడుస్తాయని నిర్వాహకులు, రైస్ మిల్ యజమాని, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్ రెడ్డిని గెలిపించండి

- మండల ప్రధాన కార్యదర్శి జగదీష్



నవతెలంగాణ - మదనాపురం

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఆదరించి గెలిపించాలని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీష్ తెలిపారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారం చేపట్టారు.గ్రామ ఇంచార్జులుగా ఉన్న జగదీష్,ఆవుల రాఘవేంద్ర మాట్లాడారు.దేశ అభివృద్ధి జరగాలంటే రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలన్నారు. మత విద్వేశాలతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించి ధరల దోపిడీ చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.అందరి మధ్యల ఉంటూ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు అప్తులుగా నిలుస్తున్న చల్లా వంశీని ఎంపిగా అత్యధిక మెజారిటీతో ఆదరించి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర,రాష్ట్ర విద్యార్థి ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణ వర్ధన్ రెడ్డి,నాయకులు తిరుపతి రెడ్డి, సాయిబాబా,మాజీ సర్పంచ్ వాకిట సత్యం,గ్రామ అధ్యక్షులు రాములు,జయచందర్,పరుషరం రెడ్డి,రాములు గౌడ్ ,బ్రహ్మయ్య,వార్డ్ సభ్యులు తోకల రవి,యువజన నాయకులు దేవేందర్, రవి,గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో చైర్ పర్సన్



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో శుక్రవారం మహేందర్ వివాహం వివాహానికి హాజరైన ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ పోశన్న, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు, నాయకులు సోంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు తండు రామకృష్ణ, శ్రీను ,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు వెళ్ళిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి,అజ్జకోలు,నర్సింగపురం, కొన్నూర్,దంతనూర్,నెల్వీడి,కొత్తపల్లి,శంకరమ్మ పేట, రామన్ పాడు తదితర గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కేసిఆర్ రోడ్ షోకు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నాయకులు పార్టీ జెండాను ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు మదనాపురం మండలం నుండి వెళ్లినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి తెలిపారు.

నరేంద్ర మోడీ వైఖ్యాలపై ముస్లింల నిరసన

- పోలీస్ స్టేషన్ లో ప్రధానమంత్రి పై ఫిర్యాదు



అమరచింత: దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముస్లింలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై శుక్రవారం అమరచింతలో ముస్లిం ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య కార్యాచరణ సమితి నాయకులు అయుబు ఖాన్, అల్లిసేక్, తౌఫిక్ మాట్లాడుతూ రాజస్థాన్ ఎన్నికల ర్యాలీ ప్రచారంలో నరేంద్ర మోడీ ముస్లింలను కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దేశంలోనే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడారు. హిందువుల మహిళల మంగళసూత్రాలను , హిందువుల ఆస్తులను జప్తు చేసే కార్యక్రమాన్ని పెట్టుకుంటారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముస్లింలపై అనుచితి వాక్యాలు చేశారని వారు ఖండించారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా దేశ ప్రధాని మాట్లాడడం సరైనది కాదని వారు ఖండించారు. ముస్లింలను కించపరుస్తూ అనుచిత వాక్యాలు చేసిన నేపథ్యంలో ముస్లిం ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో అమరచింత తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎస్సై సురేష్ లకు ఫిర్యాదు చేశారు.ఎన్నికల నిబంధన లను ఉల్లంఘిస్తూ ఎన్నికల ర్యాలీ ప్రచారంలో ముస్లింలపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు ప్రధానమంత్రి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య కార్యాచరణ నాయకులు ఫరీద్, అల్తాఫ్ బేగ్, షంషీర్, నబి, కాశీం, నిస్సార్, నజీర్, భాష, నసిర్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు విలవిల....!



- ప్రైవేటు వ్యాపారుల జోరు

నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ మరియు మండల కేంద్రాలలో వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు వడ్లు అమ్మడానికి ముందుకు రాకపోవడంతో వరి కొనుగోలు కేంద్రాలు బోసిపోయినయి. ఈ వర్షాకాలం సరైన వర్షాలు లేకపోవడంతో తగినంత నీరు లేకపోవడంతో రబి పంట మాత్రమే రైతులు వరి పంట బాగా పండించినారు ,ఖరీఫ్ పంట కేవలం బోరు, బావులు గల రైతులు మాత్రమే వరి పంట పండించారు. .ఇట్టి పంటకు రైతులు అమ్ముకోవడం కోసం ప్రభుత్వం ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం మరియు మహిళా సమైక్య ద్వారా ఆరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం అట్టి కేంద్రాలు వరి ధాన్యం లేకపోవడంతో బోసిపోతున్నాయి .ఇట్టి కేంద్రాలకు రైతులు వరి తీసుకురావడం లేదు ఎందుకు అనగా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది కేవలం 2,023 రూపాయలకు క్వింటాల్ చొప్పున కొనుగోలు చేస్తుంది. అదే ప్రైవేట్ వ్యక్తులు 2,500 నుండి 3000 వరకు కొనుగోలు చేస్తున్నారు.అందుకు రైతులు ఎక్కువగా ప్రైవేటు కొనుగోలుదారులపై మొగ్గుచూపుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో 40శాతం తేమశాతం రావాలి అంటే ఆరబెట్టి ఇవ్వవలసి ఉంటుంది. ప్రైవేటు వ్యక్తులు మాత్రం కోసిన వెంబడి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుడంతో రైతులు ప్రైవేట్ కొనుగోలు దారులకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు.

"రైతులు వారి ధాన్యం తేవడం లేదు"

ఆత్మకూరు మండల పరిధిలో ఐదు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. అయితే రైతులు వరి ధాన్యం ఎవరు తీసుకు రావడంతో నిర్వహించలేకపోతున్నాం. రైతులు నేరుగా ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతున్నారు "

బివెంకట్ స్వామి, ఏపిఎం ఆత్మకూర్.

అభ్యర్థుల ఖర్చుపై డేగకన్ను ఉంచాలి



- నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్

నవతెలంగాణ -వనపర్తి

పార్లమెంట్ ఎన్నికల లో అభ్యర్థుల ఖర్చుల పై డేగ కన్ను పెట్టి ఉంచాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి లో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి ఛాంబర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చివ ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు , వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు, సమావేశాలు, ర్యాలిలలో ఉపయోగించిన వస్తువులు వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు . మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. అన్ని బృందాలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులు ఆయా మార్గాల ద్వారా చేస్తున్న ప్రచార వివరాలు ఎప్పటి కప్పుడు తెలుసుకొని ఖర్చులను పక్కగా వారి ఖాతాలో జమ చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపేనర్ల ద్వారా చేస్తున్న ప్రచారం పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. వారు



వాడుతున్న వాహనాలు, ఇతర ప్రచార సామాగ్రి నీ వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమీకృత కంట్రోల్ రూం ద్వారా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి బృందాలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు వ్యయ పరిశీలకులను విశదీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎ.ఒ భాను ప్రకాష్ , సి. సెక్షన్ తహశీల్దార్ కిషన్ నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు.

మార్నింగ్ వాటిలో ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల ప్రచారం



నవ తెలంగాణ -వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో మార్నింగ్ వాక్ లో డాక్టర్ మల్లు రవిగారి ఎన్నికల ప్రచారాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుక్రవారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం వనపర్తి పట్టణంలోని 4వ వార్డు 5వార్డు నర్సింగయ్య పల్లి, ఒన్య తాండ, బాలానగర్లలో మార్నింగ్ వాక్ చేపట్టి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు,





వనపర్తి జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ మెంబర్స్, మాజీ కౌన్సిలర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి ఎంపీ

నాగర్ కర్నూల్ రూరల్ :నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం తూడుకుర్తి గ్రామంలో మదుగని జానయ్య యాదవ్, రేణుక ల కుమారుడి వివాహ వేడుకలో హాజరైన బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్. నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి కమల పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వధూవరులను ఈ సందర్భంగా కోరారు. తనతోపాటు బిజెపి జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు

నగదు, మద్యం పట్టివేత



• 300 మందిపై బైండ్ ఓవర్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఆ కారణంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న 6 చెక్ పోస్టులలో 24/7 గంటలు ముమ్మర తనిఖీలు చేసినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో నిన్నటి వరకు 78 నగదు సీజ్ కేసులు చేసి, రూ.69లక్షల 67వేల 725 నగదును సీజ్ చేశామన్నారు. అలాగే జిల్లాలో 120 లిక్కర్ కేసులు చేసి, 1823 లీటర్ల లిక్కర్ సీజ్, 315 కేజీల నల్లబెల్లం, రూ.7 లక్షల 21వేల 079 నగదు స్వాధీన పరుచుకొని, 223 బైండోవల్ కేసులు చేసి 300 మందిని బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే 23 ఆయుధాలను, 108 చీరలను (అందాజ రూ.6,500) స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

కె.విజయలక్ష్మికి ఎస్పీ ప్రశంసలు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక ఓం నగర్ కాలనీ వాసి డాక్టర్ కె.రామకృష్ణ రావు (నెల్లికొండ రోడ్డు డిగ్రీ కాలేజీలో లెక్చరర్) కూతురు కె.విజయలక్ష్మికి ఫస్ట్ ఇంటర్ బైపిసిలో 440/437 మార్కులతో, రాష్ట్రస్థాయి సెకండ్ ర్యాంకు సాధించినందుకు జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు పుష్పగుచ్ఛంతో అభినందించారు. సెకండియర్‌లో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాలని ప్రోత్సహించారు. భవిష్యత్తులో మంచి డాక్టర్ అయి పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్పీ కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని తండ్రి పాల్గొన్నారు.

అనిల్ రెడ్డి ఆపదలో అండగా ఉంటాడు..

• కాంగ్రెస్ మండల నాయకులు

ఊరుకొండ : జగినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి కొందరివాడు కాదు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలబడి తన వంతు సహాయ సహకారాలు అందించే అందరివాడు అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్త్రోల్ల మల్లయ్య కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొత్త్రోల ఆంజనేయులు, హనుమంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో పగడాల శ్రీనివాసులు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని గడ్డి గోపుల గోవిందు కృష్ణయ్య నూతన గృహప్రవేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరవ శ్రీ డాక్టర్ పగిడాల శ్రీనివాసులు హాజరై తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. పిలిచిన వెంబడి నూతన గృహప్రవేశానికి వచ్చిన డాక్టర్ పగడాల శ్రీనివాసులను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట స్థానిక మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ శశికళ శివశంకర్, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, జొన్నల బొగుడ మాజీ ఎంపీటీసీ బధ్య నాయక్, వార్డు సభ్యులు డబ్బా ఎల్లయ్య, హెూటల్ సుధాకర్, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, ఉడత రామస్వామి, భీమిలి కురుమయ్య, మైబూస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రాన్ని ప్రారంభం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఎంపీపీ ఆర్థిక సహాయంతో శుక్రవారం స్థానిక మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణుతో కలిసి అంబలి కేంద్రాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తికి వెళ్లేందుకు అనుకూలంగా కూడలిలో ఉన్నందున ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులను, వృద్ధులను, చిన్నపిల్లలను దృష్టిలో ఉంచుకొని ఈ అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు గాని, ప్రయాణికులు గాని అందరికీ అంబలి అందేటట్లు సహకరించాలన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, ఎంపీటీసీ శశికళ శివశంకర్, కాజా వెంకటస్వామి, దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ సత్యం, ఆదిరాల ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, యువ నాయకులు గుమ్మకొండ రమేష్, శివ రాజేశ్వరరావు, యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు దాసరి ఉదయకుమార్, బాలింగాచారి, ముచ్చబోతు శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



కొల్లాపూర్ : కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాటమోని తిరుపతమ్మ, కాటమోని కృష్ణయ్య గౌడ్‌లు శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీఫామ్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆశించి బీ-ఫామ్ రాకపోవడంతో నిరాశకు గురై బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని ప్రజలకు మోసపూరితమైన వాగ్దానాలు చెప్పడమే తప్ప ప్రజా సంక్షేమ పాలన పట్టని బీఆర్ఎస్ పార్టీపై విరక్తితో ఎట్టకేలకు శుక్రవారం తిరిగి సొంతగూటి కాంగ్రెస్ పార్టీలోకి చేయడం జరిగిందని వారు తెలిపారు. వీరు ఇదివరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కాటమోని తిరుపతమ్మ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా కొనసాగారని కాటమోని కృష్ణయ్య గౌడ్ కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విరక్తితో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

సమస్యలను పరిష్కరించుకుంటాం : గ్రామస్తులు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని మంచాలకట్టలో గ్రామానికి కరెంట్ అందించే మెయిన్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర తీవ్రమైన ఎండల ప్రభావంతో భూమిలో తేమ లేనందున అర్థింగ్ సరిగ్గా లేక కరెంటు సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు సమస్యను పరిష్కరించడానికి అర్థింగ్ దగ్గర వాటర్ పోసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ వీలైనంత వరకు పరిష్కరించుకుంటామని గ్రామస్తులు తెలిపారు.



ఫర్టీ లైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట


మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్, మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపుల యజమానులు వారి ట్రేడ్ లైసెన్సులతో పాటు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ధరల వివరాలపై ఆరా తీశారు. ఈ తనిఖీలలో భాగంగా పలు ఫర్టిలైజర్ దుకాణాల ముందు స్టాక్ వివరాలు, ధర పట్టిలు ప్రదర్శించక పోవడాన్ని గమనించిన ఆయన సదరు దుకాణాదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ లైసెన్సులు ఉన్న షాపులలో మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఆన్‌లైన్‌లో మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. జిల్లా అధికారుల సూచనల మేరకు ఆయా దుకాణాలలో తనిఖీలు చేపట్టామన్నారు. దుకాణాదారులు ఇకపై స్టాక్ వివరాలు, ధరలను షాపు ముందు ప్రదర్శించాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి

• జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, సమక్షంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండమైజేషన్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పూర్తి చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు ఇందులో భాగంగా 1090 ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 1089 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 2266 ఓపీఓ, 150 మైక్రో అబ్జర్వర్స్‌కు ఎన్నికల విధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారన్నారు. ఈ ర్యాండ మైజేషన్ ప్రక్రియ కార్యక్రమాని జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షి నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకుడు రుచేస్ జైవన్షి, జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సెల్ ఫోన్ పోయిందా.. అయితే ఇలా చేయండి

• జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని పోలీసు సూపరిండెంట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మనం నిత్యం వాడుతున్న మొబైల్ ఫోను ప్రస్తుత జీవన శైలిలో అత్యంత కీలకమైనది చరవాణి అన్నారు. ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న, నగదు చెల్లింపులు చేయాలన్న, దేనికైనా దరఖాస్తు చేసుకోవాలన్న మనం మొబైల్ ఫోన్ పైన ఆధారపడుతున్నాం. ఇంతటి ప్రాధాన్యం సంతరించుకున్న చరవాణి చోరీకి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించనవసరం లేదు. పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇదివరకే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుంటే, కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన సీఈఐఆర్ విధానం దీనికి మరింత చేయూతనిస్తుందని చెప్పారు. కేంద్ర టెలికం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకోసం www.ceir.gov.in అనే వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత, రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్ ఆర్ స్టాలిన్ మొబైల్ లింక్ పై క్లిక్ చేయాలి. పోయిన చరవాణి నెంబర్లు, ఐఎంఈఐ నంబరు, కంపెనీ పేరు, మోడలు కొన్న బిల్లును అప్‌లోడ్ చేసి, మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలని, చివరగా వినియోగదారుని పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడి ఓటీపీ కోసం చరవాణి నెంబరు ఇవ్వాలని తెలిపారు. ముందుగా చోరీకి గురైన ఫోన్లో ఉన్న సిమ్ కార్డు యొక్క డూప్లికేట్ సిమ్మును సంబంధిత స్టోర్ కు వెళ్లి తెచ్చుకోవాలి. ఇలా చేయడం వల్ల ఓటీపీలు చోరీకి గురైన ఫోన్ కు వెళ్లకుండా, డబ్బులు పోగొట్టుకోకుండా నిలువరించవచ్చని చెప్పారు. ఇదంతా పూర్తయిన వెంటనే ఫిర్యాదు దారుడుకి ఒక ఐడి నెంబరు వస్తుందని, ఐడి ఆధారంగా దర్యాప్తు ప్రక్రియలో మొబైల్ వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఏ కంపెనీదైనా సీఈఐఆర్ విధానంతో పనిచేయకుండా చేయవచ్చని చెప్పారు. అలాగే కేసు చేతనలో జిల్లా పోలీసులకు ఉపయోగపడుతుందని, చరవాణి దొరికిన తరువాత వినియోధనుడు అదే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అన్ బ్లాక్ పొండు మొబైల్ అనే లింకుపై క్లిక్ చేయాలని, ఐడి నమోదు చేయగానే ఓటీపీ తదితర వివరాలను నమోదు చేస్తే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని తెలిపారు. బాధితులు ఈ ప్రక్రియ చేయలేని ఎడల సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. మీరు ఏదైనా చరవాణి కొనేముందు నో యువర్ మొబైల్ (NKOW YOUR MOBILE) అనే మొబైల్ యాప్‌లో ఆ ఫోన్ ఐఎంఈఐ నమోదు చేయడం ద్వారా చరవాణి కొత్తగా లేక ఇంతకుముందు ఎక్కడైనా చోరీకి గురైనదా అని తెలుసుకోవచ్చని తెలిపారు.



సంచార్ సాతి..

సంచార్ సాతి వెబ్‌సైట్ ద్వారా మీ పేరుపై ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో తెలుసుకోవచ్చని చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో చోరీ లేదా పోగొట్టుకున్న ఫోన్‌లో పూర్తి సమాచారం నమోదు చేస్తే త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



మిస్సింగ్ ఫోన్లు బాధితులకు అప్పగింత

నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాలలో పోగొట్టుకున్న (దొంగతనం చేయబడిన) సుమారు 46 స్మార్ట్ ఫోన్లను ఎస్పీ కార్యాలయంలో బాధితులకు అప్పగించారు. కేంద్ర టెలికం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) విధానం ద్వారా కర్నూలు జిల్లాలో ఉన్న 22 పోలీస్ స్టేషన్‌లలో ఇప్పటివరకు 46 మొబైల్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేసి శుక్రవారం బాధితులకు అప్పగించారు. గత 15 రోజులలో నాగర్‌కర్నూల్ టౌన్‌లో 52 ఫోన్‌లను ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఇంకా నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన దాదాపు 100 ఫోన్ల వరకు ఇతర రాష్ట్రాల్లో ట్రేస్ అయి ఉన్న వాటిని కూడా రికవర్ చేసి బాధితులకు అప్పగించాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో 1500కు పైగా మొబైల్ (స్మార్ట్ ఫోన్లు) మిస్సింగ్ కంప్లైంట్స్ వచ్చాయని, వాటిని త్వరితగతిన ట్రేస్ అవుట్ చేసి, రికవరీ ద్వారా బాధితులకు అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, మొబైల్ మిస్సింగ్‌లో ట్రేస్ అవుట్‌కి కృషి చేసిన ఐటీ కోర్ సిబ్బంది విక్రమ్‌తో పాటు బాధితులు పాల్గొని వాళ్ళ ఫోన్లను తీసుకున్నారు.



ఆశా వర్కర్ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆశావర్కర్ కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట తాలూకా లింగాల మండలం కేంద్రానికి చెందిన లీలావతి ఆశ వర్కర్ గురువారం మధ్యాహ్నం ఆస్పత్రి పనిమీద పేషెంట్‌ను తీసుకొని నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో అడ్మిషన్ చేసి డెలివరీ అయిన తర్వాత ఆమె తిరిగి ప్రయాణంలో నాగర్‌కర్నూల్ నెల్లికొండ గేటు దగ్గర ప్రమాదానికి గురై మరణించారు. ఆమె భౌతికకాయాన్ని జిల్లా జనరల్ ఆస్పత్రికి తీసుకురాగా సీఐటీయూ జిల్లా నాయకత్వం ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది విధి నిర్వహణలో ఆశ వర్కర్లు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వ మాత్రం తమకేమీ పట్టనట్లు ఉందన్నారు. వారికి కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం దుర్మార్గమన్నారు. తమ జీవితాలను త్యాగం చేసి కరోనా కష్టకాలంలో కూడా ప్రజల కోసం పనిచేసి అనేక ఇబ్బందులు పడి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లకు ఇస్తానన్న రూ.50లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబ ట్టారు. అధికారులు రాష్ట్ర ప్రభుత్వ మాత్రం ఆశ వర్కర్లతో పని చేయించుకొని మమ అనిపించుకుంటున్నారన్నారు. కనీసం జిల్లా జనరల్ ఆస్పత్రిలో వారి రెస్ట్ తీసుకోవడానికి రూమ్ సౌకర్యం లేకపోవడం వల్ల ఆమె రాత్రి వేళల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదానికి గురైందన్నారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఒక్కసారి ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే సకల సౌకర్యాలు పొందుతున్న రాజకీయ నాయకులు నిత్యం ప్రజల మధ్యలో ఉండి పనిచేస్తున్న స్కీం వర్కర్లకు మాత్రం ఎలాంటి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత జాబ్ చార్ట్ లేకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న వారికి కనీసం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోగా వారి కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల కోసం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ పాల్గొన్నారు.





గ్రామీణ క్రీడలు దేశానికి ఆదర్శం

• కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యం లాంటి ఎంతోమంది క్రీడాకారులు సరైన ప్రోత్సాహం లేక వెనుకబడిపోతున్న తరుణంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించడం దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో ఊరుకొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను వివిధ జట్లతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. ఊరుకొండ ప్రీమియర్ లీగ్-3 క్రికెట్ టోర్నమెంటులో వివిధ జట్లను టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. టోర్నమెంటులో వీఎస్ఆర్ టైగర్స్, ఎస్‌వైసీ, నవభారతి అసోసియేషన్, బజరంగ్ దళ్ క్రికెట్ జట్లు టోర్నమెంటులో హెూరాహెూరీగా పోటీ పడ్డాయి. ఈ సందర్భంగా వంగ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతోపాటు శారీరక దారుణ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానమని ఓటమి కూడా గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. కార్యక్రమంలో ఆరిఫ్, మేకల శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, కాజా, ప్రసన్నకుమార్, చోట మహమూద్, అభిషేక్, ఆది నారాయణ, వెంకటేష్, సంతోష్, అశోక్, రవి వాల్మీకి, మున్నా, సురేష్, బాలస్వామి, చిరు, మధు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ : డిపో మేనేజర్

నవతెలంగాణ-కందనూలు

టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ పిలుపుమేరకు ఆర్టీసీలో పనిచేసే ప్రతి ఉద్యోగికి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 7గంటల నుంచి మంగళవారం సాయంత్రం 4గంటల వరకు హెల్త్ చెకప్ చేస్తామని, ఇట్టి కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టి.దేవరాజు ప్రారంభించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం చాలా మంచి కార్యక్రమం నాగర్‌కర్నూల్ డిపోలో పని చేసే ప్రతి ఉద్యోగి ఆర్టీసీ, ప్రైవేటు బస్సు డ్రైవర్లు హెల్త్ చెక్ చేయించుకోవాలన్నారు. ఎండి ఆర్టీసీలో పని చేసే ఉద్యోగికి ఇది రెండవసారి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం పెట్టడం ప్రతి ఉద్యోగి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉద్యోగం చేయాలన్నారు. ఎండి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాల సరస్వతి, టిఐ త్రి బాలిరెడ్డి, ఏడీసీ ఏజే ప్రకాష్, ఎండి.జలీల్, విఎస్.నారాయణ, హెల్త్ వాలంటరీస్ వజ్రమ్మ ఈశ్వర్, ఉద్యోగస్తులు ఎండికే.పాషా, ఎస్‌బీఐ రవికుమార్, కంరుద్దీన్, హెల్త్ క్యాంపు ఇంచార్జ్ లోకేష్, మహేందర్, శృతి, స్రవంతి, అక్షయ ఉన్నారు



బహుజనులంతా బీజేపీకి పట్టం కట్టాలి : కొంగలి శ్రీకాంత్



ఊరుకొండ : బహుజలంతా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని, బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేస్తామని ఎస్సీ మోర్చా పాలమూరు జిల్లా అధ్యక్షులు, పాలమూరు పార్లమెంటు ఎస్సీ మోర్చా ఇంచార్జ్ కొంగళి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీలు పనిచేసే స్థలానికి చేరుకొని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ మోడీని ప్రధానమంత్రి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలు డీకే.అరుణమ్మకి స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని బీజేపీ సీనియర్ నాయకులు మేకల వెంకట్ నర్స్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఊరుకొండ, మిడ్జిల్ మండలాల్లో దళిత బహుజనులతో కలిసి బీజేపీ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు అలుపెరు గని ప్రచారాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నీరజన్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు శ్యామ్ సుం దర్ రెడ్డి, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు మహేం దర్, ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ బీజేవైఎం సీనియర్ నాయకులు అరవింద్ గౌడ్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు రాజ్‌నాథ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, ఆనంద్, మల్లేష్, గోపాల్, శివ, శివరాజు, నరేందర్ గౌడ్, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

సబ్ జైల్ ఆకస్మిక సందర్శన

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి.సబిత జిల్లాలో గల సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీలకు అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని, వారు వండే పదార్థాలను పరిశీలించారు. బాత్రూంలను పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడుతూ ఎవరికైనా ఆర్థిక స్తోమత లేక వకీలును పెట్టుకునే సామర్థ్యం లేనిచో వారికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. జైలు ఆవరణలను, వంట గదులను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.



పాత గొడవల కారణంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ

• దాడిచేసిన వారిపై కేసు నమోదు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చిన్న కార్పాములలో ఇరువర్గాల మధ్య న పాత గొడవల కారణంగా శుక్రవారం ఘర్షణ జరిగినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న కారుపాముల గ్రామానికి చెందిన వేమిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, అతని కుటుంబంపై పాత కక్షల కారణంగా శ్రీనివాసులు ఘర్షణ కు దిగాడని వేమిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు శ్రీనివా సులుతో పాటు 16మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

నూతన వధూవరులు ఆశీర్వదించిన ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్లలోని దేవరపాగ నాగరాజు సోదరుడుడి వివా హానికి ఆయన ఆహ్వానం మేరకు ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ హాజరై నూతన వధూవరులు హారిక(దీపిక), డి.చంద్రశేఖర్ ఆశీర్వదించారు. అలాగే వెన్నచర్ల, దేవుని తిరుమలాపూర్, సాతాపూర్, కల్వకోల్ గ్రామాలలో శుక్రవారం జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఎంపీపీ, మాజీ జిల్లా గ్రంథాల చైర్మ న్ నాగపురి విష్ణు, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీ టీసీ దండ నరసింహ, మాజీ ఎంపీటీసీ బధ్యానాయక్, పెద్ద కార్పాముల ఎంపీటీసీ ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రావు, యువ నాయకులు గుమ్మకొండ రమేష్, శివ రాజేశ్వరరావు, బాలింగాచారి, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు దేవరపాగ బాలస్వామి, వెంకట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు దాసరి ఉదయ్‌కుమార్, తెల్కపల్లి మండలం ఎంపీపీ కొమ్ము మధు, వంగూరి రాంప్రసాద్, ఉచ్చపోతు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా : ఆర్ఎస్పీ

కోడేరు : లోక్‌సభ ఎన్నికల్లో ఒక అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోతుగంటి రాములుకు ఎంపీగా అవకాశమిస్తే అధిక మెజారిటీతో గెలుపొంది. నేడు అదే బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారన్నారు. ఇప్పుడు బీజేపీలో చేరి తన కుమారుడు భరత్ ప్రసాద్‌ను ఎంపీగా ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికా రం చేపట్టిందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి, అభిలాష్ రావు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



ఊట్కూర్ : పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ పేర్కొన్నారు. శుక్రవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్, బిజ్వార్,పెద్ద జట్రం పోలింగ్ స్టేషన్‌ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర వసతులు ఏర్పాటు చేయా లని ఆదేశించారు. అనంతరం బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్పులు అందజేస్తుండగా ఆయన పరిశీలించారు. ఓటర్ జాబితా ప్రకారం ప్రతి ఇంటికి తిరిగి ఓటరు స్లిప్పులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి వరుణ్ రంగస్వామి



కోస్గి : రాబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వరుణ్ రంగస్వామి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సంపల్లి, చంద్రకల్ చెక్ పోస్టులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న రెండు ఎస్ఎస్ టీ టీములు సరిపోవని మరొక టీంను కోస్గికి కేటాయించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు తనిఖీల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఇప్పటివరకు పట్టుకున్న నగదు, మద్యం రికార్డులను పరిశీలించారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని పై అధికారులకు చేరవేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కనీస సౌకర్యాలు కరువు

- నాగిరెడ్డిపల్లిలో రోడ్డుపైనే.. మురుగు
- ఏళ్ల తరబడి మురుగు కాలువలకు నోచుకోలేని గ్రామం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఇబ్బందుల్లో నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు

ఊట్కూర్ : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు గ్రామాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. సంవత్సరాల తరబడి పూర్తి స్థాయిలో మురికి కాలువలు లేని గ్రామం ఏదైనా ఉందంటే అది మండలంలోని నాగిరెడ్డిపల్లి అని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పల్లెలు అభివృద్ధే దేశ అభివృద్ధి అని చెబుతున్న గ్రామాలు చూస్తే మరో పక్క పల్లెలు అభివృద్ధిలో వెనుకబడి పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మాత్రం గ్రామాలను అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం ముందుందని చెప్పడమే తప్పా వాస్తవంగా పరిశీలిస్తే భిన్నంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి నూతన గ్రామ పంచాయతీగా గతంలో ఎన్నికైంది. గ్రామంలో ఆరు వార్డులు ఉన్నాయి. దాదాపు 110 కుటుంబాలున్నాయి. 650 జనాభా ఉంది. గ్రామంలో మొత్తం ఇప్పటివరకు మురికి కాలువల నిర్మాణం చేపట్టలేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామంలో మురికి కాలువలు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామంలో ఎక్కడ కూడా మురికి కాలువలు చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మురుగు రోడ్డుపై పారుతోంది. చేసేదేమీ లేకపోవడంతో ఎవరికి చెప్పుకోలో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మెయిన్ రోడ్డుకు దాదాపు 15 సంవత్సరాల క్రితం ఓ మురుగు కాలువ నిర్మించారని, ఆ కాలువ తప్పా ఇంతవరకు గ్రామంలో ఎక్కడ కూడా మురికి కాలువలు నిర్మించలేదని స్థానికులు పేర్కొంటున్నారు. కేవలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. గతంలో అనేకసార్లు మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అప్పుడు.. చేద్దాం. ఇప్పుడు చేద్దాం... చూద్దాం అంటున్నారే తప్పా ఇప్పటివరకు గ్రామంలో మురికి కాలువల నిర్మాణం చేపట్టలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మురికి కాల్వల నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాం..

గ్రామంలో మురికి కాలువలు నిర్మాణం చేపట్టాలని మండల ప్రజాప్రతినిధులకు అనేకసార్లు కోరడం జరిగింది. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇప్పటివరకు గ్రామంలో ఒ క్క మురికి కాలువ నిర్మాణం చేపట్టలేదని గ్రామ స్తులు, మాజీ సర్పంచ్ కలాల్ స్వాతి గోవింద్‌గౌడ్ తెలిపారు. గ్రామంలో మురికి కాలువలు నిర్మించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది.





సమస్యను పరిష్కరించాలి..

నాగిరెడ్డిపల్లిలో సంవత్సరాల తరబడి మురికి కాలువలు నిర్మించకపోవడంతో పలు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు , పాలకులు స్పందించి గ్రామంలో మురికి కాలువలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి మురికి కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి ..

గ్రామంలో మురికి కాలువలు లేని విషయంపై తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు అధికారులు , మండల ప్రజా ప్రతినిధుల దృష్టిలకు తీసుకువెళ్లడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా పాలకులు జిల్లా ఉన్నత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– కలాల్ స్వాతి గోవింద్‌గౌడ్, మాజీ సర్పంచ్ , నాగిరెడ్డిపల్లి.



మురికి కాలువలు నిర్మించాలి..

గ్రామంలో ఎక్కడ కూడా మురికి కాలువలు నిర్మాణం చేపట్టలేదు. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించాలి. గ్రామంలో మురికి కాలువలు నిర్మించాలి.

– గోవింద్ గౌడ్ , నాగిరెడ్డిపల్లి.



మెగా డీఎస్సీ నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాకు 300 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్ డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు సంఘటిత పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశాల ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా విద్యా ప్రమాణాలు పెంచడం ఎలా సాధ్యం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలో రాజోలి, ఎర్రవల్లి , కేటీ దొడ్డి మండలాలలో నూతన జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని , అయిజ మండలంలో నూతన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . మన ఊరు మనబడిలో కార్యక్రమంలో భాగంగా నిర్మించిన అసంపూర్తి గదులు, బాత్రూంలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. కొన్ని గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు కాల కృత్యాలు తీర్చు కోవడానికి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకులాలు , వసతి గృహాలు, కేజీబీవీలలో చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ మాట్లాడుతూ జిల్లా విద్యారంగ అభివృద్ధి కోసం ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన విద్యా అవకాశాల కల్పనకు విద్యార్థులు పోరాడాలన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకు విద్యా ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరిగే పోరాటంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ కో కన్వీనర్‌లు అంజి, శివకుమార్ , కమిటీ సభ్యులు సూర్యకుమార్ , పరుశురాం, కార్తీక్ , పార్థు, కిరణ్ , సూర్య తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్: నారాయణపేటజిల్లాలోని మక్తల్, మాగనూరు, ధన్వాడ, నర్వ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులలో నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులకు, పీపీలకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్లో రివార్డ్ లు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడంలో, నేరస్తులకు శిక్ష పడడానికి కృషి చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు అందజేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో పోటీపడి విధులు నిర్వర్తిస్తే రివార్డులు, అవార్డులు అవే వస్తాయని, కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్ లో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. రివార్డ్‌లు, అవార్డ్‌లు అందుకోవడానికి అధికారులు పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. బాధ్యతా యు తంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. రివార్డు అందుకున్న అధికారులు డీఎస్పీ ఎన్. లింగయ్య, ఎస్బీ సీఐ రామ్ లాల్, మక్తల్ సీఐ చంద్రశేఖర్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్సై కురుమయ్య, ధన్వాడ ఎస్సై రమేష్, డీసీఆర్బి ఎస్ఐ సునీత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీకృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ, కోర్టు డ్యూటీ అధికారులు వేణుగోపాల్, కబీర్, రామాంజనేయులు, రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటు బాధ్యతగా పనిచేయాలన్నారు. బోర్డర్ చెక్‌పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో అక్రమంగా నగదు, లిక్కర్, బంగారం, తదితర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పాత అపెండర్లను బైండోవర్ చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్ కేసులు గ్రేవ్‌నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, సత్వరం పరిష్కరించి వారికి సరియైన న్యాయం అందించేలా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎన్ బీ డబ్ల్యూలను వెంటనే క్లియర్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో కేసులను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, డీసీఆర్బీ డీఎస్పీ మహేష్, ఎస్బీ సీఐ రామ్ లాల్, సీఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వసంత, రామ్‌లాల్, శేఖర్ గౌడ్, భాగ్య లక్ష్మి రెడ్డి, మురళి, రమేష్, శ్రీనివాసులు, కుర్మయ్య, ఎం ఏ నవీద్, ఎండీ అబ్దుల్ ఖాదర్, సునిత, స్టేషన్ రైటర్లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులను.. అభినందించిన ఎమ్మెల్యే పర్ణికరెడ్డి



నారాయణపేటటౌన్ : ఇంటర్ మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన నారాయణపేట పట్టణానికి చెందిన విద్యార్థినిలను శుక్రవారం జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. పేట పట్టణానికి చెందిన బోయ లహరిక, పోషల్ అనన్య, మహతి శ్రీ లు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ప్రథమ శ్రేణి లో పాస్ కావడంతో ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి మాట్లాడుతూ మీకంటూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని, దానికి చేరుకొనేవరకు చదువును కొనసాగించాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను భారంగా భావించకుండా వారిని చక్కగా చది వించి ఉన్నతులుగా తీర్చిది ద్దాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులకు తనవంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు,పుర కౌన్సిలర్ ఎండి. సలీం, నాయకులు వెంకు గౌడ్, మసి పవన్, కుర్వ మనోజ్, మజీద్, మైనొద్దీన్, హసనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పాగుంట వెంకన్న స్వామిని దర్శించుకున్న.. కాంగ్రెస్ నాయకుడు తిరుపతయ్య



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని పాగుంట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంబడి కాంగ్రెస్ నాయకులు మహానంది రెడ్డి, ఆనంద్ గౌడ్, పద్మరెడ్డి, తిమ్మారెడ్డి, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, గుంతాబాయి శ్రీను, రామకృష్ణ, గట్టు రంగప్ప, లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో..

గద్వాల నియోజకవర్గంలోని కేటిదొడ్డి మండలం పాగుంట వెంకన్న దేవాలయంలో, కుచినేర్ల,మల్లాపూరం, నందిన్నె,కేటిదొడ్డి ,ధరూర్ మండలం దోర్నాల గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంబడి కాంగ్రెస్ నాయకులు మహా నందిరెడ్డి, ఆనంద్ గౌడ్, పద్మరెడ్డి, తిమ్మారెడ్డి, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, గుంతాబాయి శ్రీను, రామకృష్ణ, గట్టు రంగప్ప, లక్ష్మప్ప, శాంతన్న, ఎంపీటీసీ నర్సింహులు, గోవింద్, నందిన్నె ఆంజనేయులు, వెంకటేష్ నాయక్, నరేష్, గోకరన్న, గోపాల్, వెంకటేష్ నాయుడు, రామన్ గౌడ్, రాఘవేంద్ర, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



ఊట్కూర్ : ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మొత్తం నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. శుక్రవారం మండల కేంద్ర మైన ఊట్కూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కోటి లక్ష్మీ కాంత్ రెడ్డి , కో క్కు లింగం , కొక్కు శంకర్ , చందాపురం రవి కుమార్ , మల్లేపల్లి అశోక్ , సమీ అజీమ్‌లతో పాటు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. సీపీఐ(ఎం) నాయకులు




అలంపూరు : జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు అలీ అక్బర్ వివాహం శుక్రవారం కర్నూల్ లోని ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్, సింగరాజు మదిలేటి, జీకే ఈదన్న, ఉప్పెరు నరసింహ, న్యాయవాది మధు, పార్టీ సభ్యులు ఎం వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్, రహీం, ఆంజనేయులు, స్టాలిన్ తదితరులు హాజరయ్యారు. వధూవరులకు వారు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

వివాహ, శుభాకార్యలలో ఎమ్మెల్యే సతీమణి



ధరూర్ : మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో .. గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గద్వాల పట్టణ పరిధిలోని 2 రైల్వే గేటు దగ్గర రాఘవేంద్ర శెట్టి నూతన గృహప్రవేశంలో, కన్యకా పరమేశ్వరి ఆల యంలో నరేష్ కుమార్తె నామకరణ మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే సతీమణి వెంబడి నాగర్‌దొడ్డి వెంకట్రామరెడ్డి, నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బషీర్, అంజి సాగర్, మహిళానాయకులు రాధారెడ్డి, మధుమతి కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, సమక్షంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండ మైజేషన్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు.శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలోని ఎన్.ఐ.సీ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. నగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గద్వాల అలం పూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పార్లమె ంటు నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 767 ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 767 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 1536 ఓపి ఓ లు, 138 మైక్రో అబ్జర్వర్స్ కు ఎన్నికల విధులు కేటాయించారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని పేర్కొ న్నారు. ఈ ర్యాండ మైజేషన్ ప్రక్రియ కార్యక్రమాని జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షిసునిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకుడు రుచేష్ జైవన్షి , ఆర్డీవో రామచందర్, సిపిఓ లక్ష్మణ్, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం సేకరణకు చర్యలు : అదనపు కలెక్టర్



జోగులాంబ గద్వాల : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం గద్వాల మరియు ఇటిక్యాల మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చినట్లయితే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని, సేకరించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లు ధాన్యం రవాణాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా ఉష్ణోగ్రతలు పెరుగు తున్న దృష్ట్యా రైతులకు టెంట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలని ఏపీఎం, సీసీ లను ఆదేశించడం జరిగింది. డి ఆర్ డి ఓ నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి : మార్కెట్ యార్డ్ సిబ్బంది

ఉండవల్లి : వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పనిచేసే అధికారులకు సెక్యూరిటీ సిబ్బందికి మూడు నెలల నుంచి జీతాలు లేక కుటుంబాలు గడపడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్కెట్ యార్డ్ సిబ్బందికి జీతాలు చెల్లించడంలో అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న అధికారులకు వెంటనే జీతాలు విడుదల చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరారు.

ఉపాధి సిబ్బంది వేతనాలు చెల్లించాలి..

గత మూడు నెలల నుంచి జీతాలు రావడంలేదని, వెంటనే చెల్లించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే సిబ్బందికి కోరారు. ఉండవల్లి మండలకేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి సిబ్బందికి వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరారు. ఉన్నతాధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బందికి అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారికి వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరారు.